www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 19 నవంబర్ 2022
5
అన్నమయ్య



ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు : 'చింతల'

కలికిరి: ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు జగన్ ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రెడ్డివారిపల్లి, దాసరి కాలనీ, కాలేజీ రోడ్ తదితర ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక సమస్యలైన విద్యుత్, రోడ్లు, కాలువలు, ఆరోగ్య సమస్యలపై అక్కడక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరూ నవరత్నాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొంది ఉపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, జడ్‌పిటిసి కాకర్ల పద్మజ లోకవర్ధన్, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, సింగిల్ విండో చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, వైసిపి నాయకులు ఆర్.మధుసూదన్ రెడ్డి, నాగిరెడ్డి, రత్న శేఖర్‌రెడ్డి, చదివే సతీష్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి, హరి, ఫయాజ్, శెట్టిపల్లి శీన, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాసులు, మరియు ఎంపిడిఒ సి.గంగయ్య, ఇఒ ఉదయ్ కుమార్, వివిధ శాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీలను కుదించే కుట్రలో ప్రభుత్వాలు

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ
- నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఐసిడిఎస్ లక్ష్యానికి నూతన విద్యా విధానం విరుద్ధమని, అంగన్వాడీలను కుదించే కుట్రలో ప్రభుత్వాలున్నాయని, ప్రతి ఒక్క కార్యకర్తా పోరాటాలకు సన్నద్ధం కావాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. జనాభా పెరుగుదల నేపథ్యంలో కొత్త అంగన్వాడీ కేంద్రాలు అవసరం కాగా, ఉన్న వాటిని కుదించే యోచనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలున్నాయని విమర్శించారు. యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభ స్థానిక ప్రీతం కల్యాణ మండప ప్రాంగణంలో రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థకు, ప్రజా పంపిణీ వ్యవస్థకు సరఫరా చేసే బియ్యం, కందిపప్పు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టమని పాలకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. కరోనా కాలంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు 10 కోట్ల మంది పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించారని చెప్పారు. వ్యవస్థ నిర్వహణ, సిబ్బంది వేతనాలకు రూ.50 వేల కోట్లు అవసరం కాగా రూ.20265 కోట్లతో కేంద్రం సరిపెట్టిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా 33 వేల అంగన్వాడీ సెంటర్లను పాఠశాలల్లో విలీనం చేసేందుకు కేంద్రం కంకణం కట్టుకుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని అంగన్వాడీలే పెట్టుబడి పెట్టి నడిపిస్తున్నారని, అయినా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, కనీస వేతనాలు, బీమా సౌకర్యం, మెడికల్ సెలవులు మంజూరు చేయడంతోపాటు సంక్షేమ పథకాలనూ అంగన్వాడీలకు వర్తింప జేయాలని కోరారు. చనిపోయిన అంగ న్వాడీల కుటుంబంలో ఒకరికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై పోరాటాలకు అంగన్వాడీలు సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నూతన విద్యా విధానం, పోషణ ట్రాకర్ విధానాలను నిరసిస్తూ పోరాటాలకు సిద్ధం అవుతామని తీర్మానాన్ని ఆమోదించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, కన్వీనర్ ఎ. రామాంజులు, ఐద్వా జిల్లా నాయకురాలు భాగ్యమ్మ, ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మెహరున్నిషా, సిఐటియు నాయకులు సి.హెచ్ చంద్రశేఖర్ లు సందేశాలు అందించి అంగన్వాడీల పోరాటాలకు అండగా నిలుస్తామని చెప్పారు.

32 మందితో నూతన కమిటీ

మహాసభలో 32 మందితో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్. శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పి.రాజేశ్వరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి. భాగ్యలక్ష్మి, కోశాధికారిగా పి.బంగారుపాప, ఉపాధ్యక్షులుగా శ్రీరమాదేవి, ఖజాబి, శ్రీవాణి, మధురవాణి, విజయ, సహాయ కార్యదర్శులుగా ఓబులమ్మ, యం.గౌరి, పద్మశ్రీ, మరమ్మ, మీనాక్షి లతో పాటు 32 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేషన్ తప్పక చేయించుకోవాలని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఆధార్ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తీ పదేళ్లకు ఒక సారి తప్పనిసరిగా తమ ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలన్నారు. సచివాలయాలలోను, ఆధార్ నమోదు కేంద్రాలు చేస్తారన్నారు. జిల్లాలో ప్రస్తుతం 62 సచివాలయాలలో ఆధార్ అప్డేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. త్వరలో అన్ని సచివాలయాలలో ఆధార్ అప్డేషన్ కార్యక్రమాలు నిర్వహి స్తారన్నారు. 5, 15 సంవత్సరాలు దాటిన పిల్లలు తమ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. 2010 నుంచి 2016 సంవత్సరంలో ఆధార్ కార్డు వచ్చిన వారు అవసరమైన పత్రాలతో ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడం, విద్యాసంస్థల్లో ప్రవేశం, బ్యాంకుల్లో ఖాతాలు తదితర అవసరాలకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం బిడ్డపుట్టిన వెంటనే శిశుకు కూడా ఆధార్ కార్డు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, అడిషనల్ ఎస్‌పి రాజ్ కమల్, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్‌డిఒలు కోదండరామరెడ్డి, రంగస్వామి, మురళీ, హైదరాబాద్ ఆధార్ రీజినల్ ఆసిఫ్ ఆఫీస్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ పద్మజ, ప్రాజెక్టు మేనేజర్ జావిద్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

కెజిబివి విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే



కెజిబివి పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా

ప్రజాశక్తి-వీరబల్లి

కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులను శుక్రవారం రాజంపేట ఎంఎల్ఎ మేడా మల్లికార్జునరెడ్డి పరామర్శించారు. రెండు రోజుల కిందట విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. . అందరు విద్యార్థులు క్షేమంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇలాంటి పొరపాటు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఇన్‌ఛార్జి ఎస్ఒ నాగేశ్వరికి సూచించారు.పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయనతోపాటు ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, నాయకులు వీరనాగిరెడ్డి, విఆర్ విద్యాసంస్థల అధినేత విఆర్‌రెడ్డి, జడ్‌పిటిసి శివరాంగౌడ్, సిఐ లింగప్ప, తహశీల్దార్ తులసమ్మ, ఎంఇఒ గిరి వరదయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కృష్ణయ్య, ఎంపిటిసి భర్త చమర్తి సుబ్బరామరాజు, కుళాయి రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ధర్నాను జయప్రదం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ చంగల్ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నాయకులు ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఢోకా లేదని అంతా బాగుందని చెబుతున్న ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన జీతాలు, డిఎ అరియర్లు, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవులు, పెన్షనరి బెనిఫిట్స్ ఎందుకు సకాలంలో చెల్లించడం లేదని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమే అన్న విషయం ప్రభుత్వం మరిచిపోయిందని తెలిపారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆందోళన బాట పట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాజంపేట మండల అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి శివ కుమార్, నాయకులు వెంకటసుబ్బయ్య, కిషోర్, పెనగలూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నాగశేఖర్, భాస్కర్, నాగభూషణం రాజు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

విసికె రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మోహన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విడుదలై చిరుతైగల్ కట్చి (విసికె పార్టీ) రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ముత్యాల మోహన్ ఎన్నికయ్యారు. బుధ, గురువారల్లో రెండ్రోజులపాటు గుంటూరులో విసికె పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుమావళవన్ ప్రకటించారు. మదనపల్లెకు చెందిన ముత్యాల మోహన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నిమయ్యారు. ప్రస్తుతం ముత్యాల మోహన్ భారతీయ అంబేద్కర్ సేన (బాస్) అన్నమయ్య జిల్లా కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడు అదనంగా అయన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాధ్యతలు స్వీకరించారు. తనను ఈ పదవికి నియమించేందుకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ తోపాటు విసికె జాతీయ అధ్యక్షులు తిరుమావళవన్, తెలుగు రాష్ట్రాల ఇన్‌ఛార్జి బాలసింగం, రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్‌లకు మోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. మోహన్‌ను రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించడం పట్ల స్థానిక విసికె, బాస్ నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, గిన్నెల మనోహర్‌రెడ్డి, పీర్ బాషా, రవిశంకర్, బురుజు రెడ్డిప్రసాద్, శశికుమార్, భార్గవ్ శ్యామ్ హర్షం ప్రకటించారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాత మసీదు బస్టాండు ప్రాంతాలలో పర్యటించి తొట్లల్లో నిల్వ ఉన్న నీటిని తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. దోమల వలన డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాలు ప్రబలుతాయని, జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో అబేట్ స్ప్రేయింగ్ చేయించాలన్నారు. ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రతి రోజు గ్రామాలలో పర్యటించి జ్వర పీడతలు గుర్తించి వారికి సరైన మందులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్ ఎంపిహెచ్ఇఒ దేవదానం, ఎఎన్ఎంలు జవారా, లక్ష్మి, మబ్జాన్, స్రవంతి పాల్గొన్నారు



మురికి కుంటలోని దోమలను పరిశీలిస్తున్న మలేరియా అధికారి వేణుగోపాల్

మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆయా సమస్యలపై స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేవారి పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా పట్టణంలోని సబ్‌డివిజన్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి ఎస్‌సి, ఎస్‌టి, మహిళల కేసులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు దారుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. డివిజన్ పరిధిలో ఉన్న మహిళా పోలీసుల సేవలను వినియోగించు కోవాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి డాక్టర్ వి. బి రాజ్ కమల్, డిఎస్‌పి పి.శ్రీధర్, సిఐ రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రాయచోటి

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించాలని ఆర్‌డిఒ రంగస్వామి పేర్కొన్నారు. శుక్రవారం డివిజనల్ స్థాయి సమావేశం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాలపై నిఘా ఉంచాలన్నారు. మండలాల వారీగా జరిగిన అబార్షన్ల వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. అబార్షన్ కంటే ముందు ఎక్కడైనా స్కానింగ్ చేయించుకొని ఉంటే ఆ వివరాలు సేకరించి తమకు పంపాలన్నారు. అబార్షన్‌కు గల కారణాలను విశ్లేషించాలని ఆయన కోరారు. అనుమానిత స్కానింగ్ కేంద్రాలపై డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి నిబంధనలను అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ మీడియా అధికారి దేవశిరోమణి, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ శివశంకర్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీరాములు నాయక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఫరీదా బేగం, నాగేశ్వరయ్య, వైద్య సిబ్బంది బలరామరాజు, రాజగోపాల్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

కరాటే పోటీల్లో సత్తా చాటిన క్లబ్ విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి యూత్ కరాటే క్లబ్ చిన్నారులు 8 గోల్డ్ మెడల్స్, 5 సిల్వర్ మెడల్స్, 2 బ్రాన్స్ మెడల్స్‌తో విజయకేతనం ఎగురవేశారు. ఈ నెల 13న తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్‌లో గుజ్జురియో కరాటే ఫెడరేషన్ మలేషియా మహగురు కె.అనంతన్ మలేషియా మాస్టర్ పర్యవేక్షణలో కోయంబత్తూర్ సీనియర్ గ్రాండ్ మాస్టర్ రాజు ఆధ్వర్యంలో ఇన్విటేషన్, నేషనల్ లెవెల్ ఓపెన్ ఛాంపియన్ షిప్-2022 కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కరాటే క్లబ్ నిర్వాహకులు డాక్టర్ ఎఆర్.సురేష్ మాట్లాడుతూ కరాటే ఛాంపియన్స్ పోటీలలో మదనపల్లె యూత్ కరాటే క్లబ్ చెందిన 15 మంది కరాటే విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపారన్నారు. తన వద్ద శిక్షణ పొంది ఇంతటి విజయం సాధించిన తన విద్యార్థులను చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ కనబరిచినవారికి మలేషియా గ్రాండ్ మాస్టర్ అనంతన్ చేతుల మీదుగా పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

మల్బరీ సాగుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-మొలకలచెరువు

రైతులు మల్బరీ సాగుపై అవగాహన పెంచుకోవాలని సెరికల్చర్ ఎడి రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పిటిఎం మండలంలోని టి.సదుంలోని సచివాలయంలో రైతులకు మల్బరీ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సిబి పురుగు గూడ్లు కంటే బైఓలీన్ పురుగులను పెంచుకోవాలని తెలిపారు. రైతులకు కూలీ ఖర్చు ఆదా అవుతుందన్నారు. సాంకేతిక పద్ధతులతో పంట సాగు చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిల్క్ సమగ్ర పథకం కింద షెడ్డు నిర్మాణానికి 75 శాతం రాయితీ ఇస్తోందన్నారు. రాష్ట్రీయ కృషి వికాష్ పథకం కింద షెడ్లు వరండాకు, కూలింగ్ సిస్టం, పారిశుద్ధ్యంకు రాయితీలు అందిస్తోందని పేర్కొన్నారు. మల్బరీ సాగులో ఇంత వరకు ఏ రైతు నష్టపోలేదని, లాభదాయకమైన పంటగా పట్టు పరిశ్రమ కొనసాగుతోందన్నారు. రైతులు కర్ణాటక మార్కెట్ల కంటే మదనపల్లె మార్కెట్కు పట్టుగూళ్ళను తరలించి. అధిక ఆదాయం పొందవచ్చునన్నారు. చలికాలంలో పట్టుపురుగుల అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హార్సిలీహిల్స్ ఎడి నంజుండ రావు, ఎస్.రసూల్, రైతులు, సిరికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైంది

- పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో అసమర్థ పాలకుడైన సిఎం జగన్ మోహన్ రెడ్డిని ఇంటకి పంపించే సమయం ఆసన్నమైందని పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్ అన్నారు. శుక్రవారం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనువాసరావుతో కలిసి వేంపల్లెలోని రాజీవ్ నగర్ సమీపంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలను పరిశీలించారు. అలాగే ఇంటి నిర్మాణం చేసుకొంటున్న లబ్ధిదారులతో కలిసి బిల్లులు ఇంటి స్థలంపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడంబరం, ఆర్భాటం, అణిచివేతతో సిఎం జగన్ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శించారు. రాష్ట్రం ఇప్పటికే సర్వ నాశమైందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయక పోవడంతో పాటు అప్పులతో రాష్ట్రం మునిగి పోయిందని చెప్పారు. రాజధాని కూడా రాష్ట్రానికి లేదన్నారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీలకు చెందిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేసిందని తెలిపారు. బిసిలను, రైతులను పట్టించుకొన్న పాపాన లేదని వాపోయారు. రాహుల్ గాంధీ పాదయాత్ర తర్వాత కొన్ని ప్రధానమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ కాళ్లు చూడడం తప్ప, కనీసం ముఖం లేపి చూడలేని అధైర్యవంతుడు జగన్ అన్నారు. నరేంద్ర మోడీకి తెలుగు రాకపోయినా జగన్‌తో మాత్రం తెలుగులో మాట్లాడుతారని విమర్శించారు. కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో మాత్రమే పులివెందుల అభివృద్ధి చెందిందని చెప్పారు. అనంతరం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల జగన్ పరిపాలనలో చెప్పిన దాంట్లో మూడున్నర శాతం కూడా చేయలేదన్నారు. వేంపల్లెలో 620 ఇళ్లకు గాను ఒక్క ఇల్లు కూడా పూర్తికాలేదని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఇళ్లు లేని పేదలకు మూడు, ఐదు సెంట్లు స్థలాలు ఇచ్చామని చెప్పారు. సిఎం సొంత నియోజకవర్గంలోనే ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉంటుందో అర్థం చేసుకోవాలని చెప్పారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 25 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని కోరారు. ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షల 80 వేల వరకు యూనిట్ ధర పెంచాలన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి ఇసుక కొరత లేకుండా చూడాలని కోరారు. వారి వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, పులివెందుల ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనువాసులు రెడ్డి, నజీర్ అహ్మద్, సత్తార్, జకరయ్య, ధృవకుమార్ రెడ్డి, విష్ణు వర్దన్, చంద్రశేఖర్ రెడ్డి, పూల నజీర్, చార్లెస్, శ్యామలా దేవి, మావిళ్ళు బాబు, ఉత్తన్న, రామకృష్ణ, నరసింహారెడ్డి, రాఘవయ్య, బద్రీ, చెన్నకేశవ, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ పాల్గొన్నారు.



జగనన్న కాలనీల్లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న శైలజానాథ్

ఓటు హక్కు కల్పించాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

త్వరలో జరగబోవు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో హిందీ డిగ్రీ చేసిన వారికి కూడా ఓటు హక్కు కల్పించాలని ప్రేమ్ చంద్ హిందీ భవన్ సొసైటీ వ్యవస్థాపకుడు ఎస్.సర్తాజ్ హుస్సేన్ కోరారు. హిందీ డిగ్రీ చేసిన వారు ఓటు వేయడానికి అనర్హులని అధికారులు చెప్పడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వాలు గుర్తించిన హిందీ ప్రచార సభల నుండి పట్టభద్రులైన అభ్యర్థులు ఎందుకు ఓటు వేయడానికి అనర్హులో అధికారులు వివరించాలని కోరారు. అధికారులు వెంటనే హిందీ విద్వాన్, హిందీ ప్రవీణ చేసినటువంటి హిందీ పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అధికారుల బృందం తనిఖీ

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించినట్లు తహశీల్దార్ ఉదయ శంకర్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన నందలూరు కోర్టులో జరిగిన విచారణలో జడ్జి లత ఆదేశాల మేరకు, మండలంలోని లేబాక, టంగుటూరు, పొత్తపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథక తీరు, నాడు నేడు పనులను పరిశీలించామని పేర్కొన్నారు. లేబాకలో వంటగది శుభ్రం లేదని, టంగుటూరులో పప్పులో నాణ్యత లోపించిందని, పొత్తపిల్లో వంటగది నిర్మాణంలో ఉండగా అక్కడి వంట ఏజెన్సీ వారు పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని ఇంటిలోనే చేసుకొని రావడం గమనించామన్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు నాడు నేడు పనులను కూడా పరిశీలించామని తెలిపారు. ప్రస్తుతానికి మండలంలోని నాలుగు పాఠశాలలను పరిశీలించామని పాఠశాలల్లో గుర్తించిన విషయాలను నివేదిక ద్వారా జడ్జికి అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యం, మండల విద్యాశాఖ అధికారి జయవేలు పాల్గొన్నారు.



పాఠశాలను పరిశీలిస్తున్న అధికారుల బృందం



కంటి వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలిస్తున్న రూపానందరెడ్డి

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-చిట్వేలి

వయసు మీదపడుతున్న కొద్దీ వచ్చే కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రూపానందరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా శ్రీ అరవింద వెంకటేశ్వర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తగా నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు లేని వారికి చూపు అందించడం అదృష్టమైతే, కళ్ళుండి చూపుకోల్పోయే వారికి ఈ కంటి వైద్య శిబిరం ద్వారా ఉచితంగా వైద్య పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైతే కంటి ఆపరేషన్లు, కళ్లద్దాలను ఇవ్వడంతో పాటు మధురై వైద్యుల చేత మెరుగైన చూపు కల్పించేందుకు కృషి చేయడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కంటి వైద్య శిబిరానికి వచ్చి వారి చూపు పూర్తిగా కోల్పోక ముందే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సీనియర్ నాయకులు ఎల్వి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నానుడితో రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న వారికి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు పోవడం హర్షించదగ్గ విషయమన్నారు. జిల్లాలోని అతిపెద్ద రెండవ స్థానంలో ఉన్న పాఠశాలకు స్థానిక ప్రధానోపాధ్యాయులు కోరిక మేరకు పిల్లలకు మధ్యాహ్న భోజనం తయారయ్యేందుకు సోలార్ యంత్రం అందజేస్తానని హామీనివ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ముక్కా సాయివికాస్‌రెడ్డి, చిట్వేలి ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, బాలు, సుధీర్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ లింకు తప్పనిసరి

ప్రజాశక్తి-గాలివీడు

ప్రతి ఒక్క ఓటరూ తమ ఓటకు కార్డుకు ఆధార్‌తో లింకు చేసుకోవాలని తహశీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. బిఎల్ఒలు, విఆర్ఒ, తహశీల్దార్‌కార్యాలయంలో, ఆన్‌లైన్‌లో లింకు చేసుకోవాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు

బిఎస్‌పి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బడుగు, బలహీన వర్గాలవారందరూ బహుజన సమాజ్ వాది పార్టీని బలపరచాలని బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పిలుపునిచ్చారు శుక్రవారం ప్రెస్‌క్లబలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రెండు కుటుంబ పార్టీలు రాష్ట్రాన్ని పాలిస్తూ బడుగు, బలహీన వర్గాల వారిని అణగదొక్కుతున్నారని విమర్శించారు. అధిక శాతం కలిగిన ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలకు రాజ్యాధికారం దక్కలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కలలు కన్నారని ఆయన కలలు నేరవేర్చడానికి అందరూ కలసి రావాలని కోరారు. అగ్రకుల ఆధిపత్యం పోవాలని తాడిత,పీడిత ప్రజలకు రాజ్యాధికారం రావాలని, అందుకు పనిచేసే ఏకైక పార్టీ బియస్పీ అన్నారు. బాలజీ నేతృత్వంలో బియస్పీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి పని చేయాలని, బిఎస్‌పి సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అనంతరం బిఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జిగా మిద్దెపల్లి బాలాజీని నియమించారు. పార్టీ బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి -కలకడ

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీ నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి అమరనాథ తెలిపారు. మండలంలోని స్థానిక బాటవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తెలుగు)లో ప్రధానోపాధ్యాయులు సరస్వతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే బాలికలు పోటీలలో పాల్గొని వివిధ రకాలైన రంగురంగుల ముగ్గులను వేశారని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గ్రంథాలయ వారోత్సవాలు చివరి రోజున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు నీతి కథలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొగలిశ్వరయ్య, గ్రంథాలయ అధికారి జిలాని భాష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-చిన్నమండెం

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు జెవివి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకత వెలికి తీయడానికి ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. రోజూ గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేసినట్లయితే జ్ఞానం పెంపొంది సమాజానికి ఆదర్శంగా ఉండవచ్చునన్నారు.


ఆలయానికి భూమిపూజ చేస్తున్న అజయ్‌రెడ్డి, అజంతారాణి

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీ జరికింద దళితవాడలో శ్రీదండు ఓరమ్మ ఆలయ నిర్మాణానికి రాజంపేట నియోజకవర్గ వైసిపి నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ డైరెక్టర్ యర్రపురెడ్డి అజంతారాణి శుక్రవారం భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణంలో తనవంతు రూ. లక్ష యాభై వేలు ఇస్తానని యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి పేర్కొన్నారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళితవాడకు రాకపోకలు సాగించేలా బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ వాలంటీర్‌ను పిలిచి గ్రామస్తుల సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తుల పల్లం నాగేంద్ర, నాగార్జున అబ్బవరం, చంద్రాయుడు నరసింహులు వైసిపి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహులు నాయక్, సుబ్బురామ నాయక్, చంద్ర నాయక్, బీసి నాయకులు మునిస్వామి పాల్గొన్నారు.

వికేంద్రీకరణతో సమానాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-రామాపురం

అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి చెందాలంటే వికేంద్రీకరణతోనే సాధ్యమని వైఎస్ఆర్ అన్నమయ్య జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందినప్పుడే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని చెప్పారు. అన్ని ప్రాంతాల ప్రజల సంతోషంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు తీసుకు రావడం కోసం కృషి చేస్తున్నారన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన ప్రతిపక్ష పార్టీలో మూడు రాజధానుల అభివృద్ధి చెందితే తమ పార్టీలు మనుగడ కోల్పోతాయని ఆందోళన చెందుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞులని ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టి 2024లో జరిగే ఎన్నికల్లో 175 స్థానాలు జగన్మోహన్‌రెడ్డికి పట్టం కట్టి తిరుగులేని మెజార్టీ ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు ఇంతియాజ్, దర్బార్, అంజాద్, హర్షద్, సాయి పీరా పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ సహకార పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక సహకార సంస్థ నందు కార్యక్రమము చేయడంలో భాగంగా మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార శాఖ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టింది అభివృద్ధి కొరకు సహకార శాఖ ఆధ్వర్యంలో మూతబడిన విజయ డైరీని, అమూల్ డైరీ వారి సహకారంతో పాడి-పరిశ్రమను అభివృద్ధి చేసి పాడి రైతుల సంక్షేమం కోసం విశేషమైన కృషిని చేస్తున్నందని పేర్కొన్నారు. మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మంచి అభివృద్ధి బాటలో పయనిస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నదని అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ పి.వి.ప్రసాద్, మేనేజర్లు సుధారాణి, రవిచంద్రారెడ్డి, రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.


సహకార పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎఆర్ ప్రవీణ్

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు, రవాణా శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రతా కమిటీతో రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీలోని ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, స్టడ్స్, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగే స్థలాన్ని గుర్తించి, అక్కడ కనీస భద్రత చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు సేఫ్టీలో భాగంగా ఏయే పనులు మంజూరయ్యాయో వాటి సంబంధించిన వివరాలు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఈఏడాది సెప్టెంబర్‌లో 73 ప్రమాదాలు, 29 మరణాలు, 67 మంది గాయాలు అయ్యాయని, అక్టోబర్ లో ప్రమాదాలు 52, మరణాలు 23, గాయాలు 56 మందికి అయ్యాయని, 63 బ్లాక్ స్పాట్‌లను గుర్తించామని, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇంప్లిమెంట్, జిల్లా రహదారి భద్రత లీడ్ ఏజెన్సీల ఏర్పాటు, రోడ్డు భద్రతపై తీసుకుంటున్న చర్యల పైన కలెక్టర్‌కు జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి సీతారామిరెడ్డి వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎఎస్‌పి రాజ్‌కమాల్, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, ఆర్టీసీ, ఆర్‌అండ్‌బి, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

- ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం స్థానిక ప్రశాంత్ నగర్‌లోని జ్ఞానోదయ హైస్కూల్‌లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. జెవివి గౌరవాధ్యక్షులు టి.హరీంద్రనాథ్‌శర్మ, జిల్లా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఉత్సాహంతో ఈ పరీక్షలు రాశారన్నారు. జిల్లా స్థాయి పోటీలు రాయచోటిలో, రాష్ట్ర స్థాయి కడపలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గవర్నమెంట్ పాఠశాలలో వివేకానంద మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానం, సీటీఎమ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రెండవ స్థానంలో నిలవగా, ప్రైవేటు పాఠశాలలో విజయభారతి హైస్కూల్ రెండవ స్థానంలో స్థానంలో మొదటి స్థానం, జ్ఞానోదయ హై స్కూల్ విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచాయి. వీరికి ఎంఎల్సీ చేతుల మీదుగా మొమెంటోలను అందజేసి మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందజేశారు. కార్యక్రమంలో జ్ఞానోదయ హైస్కూల్ కరెస్పాండెంట్ కామకోటి ప్రసాద్ రావు, మునిసిపల్ మాజీ చైర్మన్ భవాని ప్రసాద్, జెవివి జిల్లా కార్యదర్శి ఎన్.చంద్ర, నాయకులు తారకరానాయుడు, యుటిఎఫ్ నాయకులు పురం వెంకటరమణ, సుధకార్, హేమలత, సుధాకర్ నాయుడు పాల్గొన్నారు. **రామసముద్రం :** జెవివి ఆధ్వర్యంలో స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. చెంబకూరు, మట్లవారిపల్లి, రామసముద్రం, ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. రామసముద్రం పాఠశాల విద్యార్థులు రెడ్డిబాషా, వి.శైలజ, డి.పవన్ కుమార్‌రెడ్డి మొదటి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో మట్లవారిపల్లి పాఠశాల విద్యార్థులు పూజిత, నరసింహ నాయుడు రేనుశ్రీ నిలిచారు. వారికి మెమెంటోలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు ప్రిన్సిఉపల్ మునిస్వామి నాయక్ చేతులు మీదుగా అందించారు. కార్యక్రమంలో నారాయణ, ఫైరోజ్ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** జెవివి ఆధ్వర్యంలో చెకుముకి నైపుణ్యత పరీక్షలను నిర్వహించినట్లు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, చిట్టిబాబు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కె.ఎస్.ఎన్ మూర్తి తెలిపారు. మండలంలోని ఏపీ ఆదర్శ పాఠశాల, నిమ్మనపల్లి, రెడ్డివారిపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మండల స్థాయిలో చెకుముకి పరీక్షలను నిర్వహించారు. మండల స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండవ స్థానంలో రెడ్డివారిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, మూడవ స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు నిలిచారన్నారు. ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, ట్రోఫీలను హెచ్‌ఎం శ్రీదేవి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, వసంత లక్ష్మి, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు. **కలికిరి:**మండలంలోని చదివేవాండ్లపల్లి జడ్పీ హైస్కూల్‌లో చెకుముకి పరీక్షలు నిర్వహించారు. మొదటి బహుమతి స్థానిక ఎంజెపిఎబిసి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఎం.హారిక, జివి.హేమశ్రీ, ఎం.తనుజ, రెండవ బహుమతి కలికిరి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు వి.హర్షిత, ఎస్.నజియా, ఎస్.సబిహా సాధించారు. ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్, జెవివి జిల్లా కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, ప్రకాష్, రెడ్డప్ప నాయుడు, ఖాదర్ వలీ, స్వర్ణ కుమారి, అనురాధ ఉషారాణి బహుమతి ప్రదానం చేశారు. **కురబలకోట:** మండల స్థాయి చెకుముకి పరీక్షలు స్థానిక జడ్పీ హైస్కూల్‌లో జెవివి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముదివేడు మోడల్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానం, అంగల్లు జడ్పీ హైస్కూల్ రెండవ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయులు త్రివేణి పేర్కొన్నారు. కార్యక్రమంలో జెవివి మండల సెక్రటరీ శ్రీనివాసులు, దేవేస్, రవితేజ, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట:** మండల కేంద్రంలోని శ్రీ బిపి శేషయ్య పాఠశాలలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొత్తపేట, అనంతంపల్లె, పివిజిపల్లె, బావికాడపల్లి, బిపి శేషయ్య హై స్కూల్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కొత్తపేటకు ప్రథమ, వత్తలూరుకు రెండవ బహుమతికి ఎంపికయ్యాయి. కార్యక్రమంలో ఎస్‌బిఐ మేనేజర్ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు వరదారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట** :స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బి.కొత్తకోట, పిటిఎం మండలాల జెవివి ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. బి.కొత్తకోట జడ్పీ పాఠశాల, సిద్దార్థ హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. పిటిఎం మండలంలోని మోడల్ స్కూల్, బూర్లపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఎంఇఒ రెడ్డిశేఖర్, జెవివి సభ్యులు మురళీధర్, మండల చెకుముకి కన్వీనర్ మనోహర్, ఉపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు. **రాయచోటి:** జెవివి ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు పోటీలు రాయచోటిలోని డైట్ కళాశాల నిర్వహించారు. మండలంలోని 26 పాఠశాలలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ శివాభాస్కర్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, డైట్ కళాశాల అధ్యాపకులు దేవి, మండల శాఖ కోశాధికారి బాబాఫక్రుద్దీన్, ద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో** జెవివి ఆధ్వర్యంలో చెకుముకి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, రామకృష్ణ, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి రామయ్య, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగ శేషారెడ్డి, భాస్కరయ్య, పోసేశ్వరరావు పాల్గొన్నారు. **రామాపురం :** కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షామీర్ బాష, జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షల్లో మండలంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, నీలకంఠరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తృతీయ స్థానం సాధించారు. **గాలివీడు:** స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్టును నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అధ్యక్షతన జెవివి మండల అధ్యక్షుడు కణాలశివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రరెడ్డి, జెవివి నాయకులు భాస్కర్, స్కూల్ కమిటీ చైర్‌పర్సన్ కుందా లక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయులు మహమ్మద్ గౌస్, ఫెరోజ్ బేగం, రమామని, పద్మావతి, నారాయణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మదనపల్లె: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం

24న 'రారా' శతజయంతి సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

సాహిత్య అకాడమీ, యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంయుక్త నిర్వహణలో రారా (రాచమల్లు రామచంద్రారెడ్డి) శతజయంతి సదస్సును ఈనెల 24, ఉదయం 10.00 గంటలకు సి.పి. బ్రౌన్ బాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్నామని పరిశోధన కేంద్రం బాధ్యులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం విసి సూర్యకళావతి, సభాధ్యక్షులుగా సాహిత్య అకాడమి తెలుగు సలహా మండలి కన్వీనర్ కె.శివారెడ్డి, గౌరవ అతిథిగా సాహిత్య అకాదెమి పురస్కార గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి పాల్గొంటారని తెలిపారు. అనంతరం రాచపాళెం చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన 'మార్క్సిస్టు విమర్శకుడుగా రారా', చింతకుంట శివారెడ్డి 'రారా జీవితం, వ్యక్తిత్వం' అనే అంశాలపై పత్ర సమర్పణ చేస్తారన్నారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ముగింపు సమావేశానికి యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్టర్ దుర్భాక విజయ రాఘవ ప్రసాద్ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు.

రైతాంగ సమస్యలపై పోరాటాలకు శ్రీకారం

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతాంగ సమస్యలపై, రైతాంగం ప్రయోజనాలను కాపడేందుకు ఏపీ రైతు సంఘం అలుపెరగని పోరాటాలకు శ్రీకారం చుడుతుందని జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి తెలిపారు. శుక్రవారం రైతు సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తర గతులు ముగింపు సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తర గతులు రైతులకు చాలా ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. రైతాంగ ఉద్యమ అభివృద్ధి కోసం పలు అంశాలపై తీర్మానాలను చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయాలని, రైతులకు మద్దతు ధర కాగితాలకే పరిమితం కాకుండా వారికి దక్కే విధంగా ఉండాలని పేర్కొన్నారు. ఆర్‌బికెలలో అన్ని వసతులు కల్పించి రైతులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు, వ్యవ సాయ పంపు సెట్లకు విద్యుత్ మోటర్లు రద్దు చేయాలని, మార్కెట్ యార్డుల్లో దళారీ వ్యవస్థను అరికట్టాలని చెప్పారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫా రసులు అమలు కోసం రానున్న కాలంలో రైతులను సమీకరించి ఆందోళన, పోరాటాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం అవడానికి సహకరించిన రైతు శ్రేయోభిలాషులకు జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోపాల కృష్ణయ్య, నాయకులు కోటిరెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్న సిద్దయ్య పాల్గొన్నారు.

కెఎస్‌ఆర్‌ఎంలో సెమినార్

కడప అర్బన్: కడప శివారులోని కెఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ విభాగం వారి ఆధ్వర్యంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'రీ -ఇంజినీరింగ్ యువర్ సెల్ఫ్'అనే అంశంపై ప్రముఖ సంస్థ కౌటిల్య ఇన్‌స్టిట్యూట్ సారథ్యంలో శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సాంకేతిక, పోటీ ప్రపంచంలో ప్రభుత్వ, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగ సాధనకు ముఖ్యంగా కావాల్సిన ఆయుధాలు వెంటనే ఆలోచనతో కూడిన పరిజ్ఞానం అవసరమన్నారు. కార్పొరేట్ రంగంలో ఒడిదుడుకులు తట్టుకుని ఎదగాలంటే కళా నైపుణ్యం ఎంతో ముఖ్యమైన అంశమని చెప్పారు. ఆనాటి మేధావులలో ఒకరైన మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ పితామహుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకుని అనుకున్న లక్ష్యం చేరాలన్నారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) , ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, కంపెనీ ప్రతినిధులు సీనియర్ మేనేజర్ ఎన్ఎస్ రెడ్డి, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఎల్.ప్రేమానందరెడ్డి, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ సిద్ధిక్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీ సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

కడప అర్బన్: ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉమ్మడి ప్రవేశ పరీక్షల్లో ర్యాంకులు పొందిన విద్యార్థులకు యోగివేమన విశ్వవిద్యాలయంలో శుక్రవారం కౌన్సెలింగ్ ప్రారంభమైంది. వి సి మునగల సూర్యకళావతి పరిశీలించారు. ఏర్పాట్లపై ప్రవేశాల సంచాలకులు ఆచార్య కంకణాల గంగయ్య వివరించారు. తొలి విడత కౌన్సెలింగ్ లో 498 మంది విద్యార్థుల అర్హత పత్రాలను పరిశీలించి సీట్ల కేటాయింపు చేస్తున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ విజయరాఘవ ప్రసాద్ పాల్గొన్నారు.

నగదు లావాదేవీలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-పీలేరు

స్వయం సహాయక సంఘాలు ఆర్థిక వ్యవహారాలు నిర్వహించేటప్పుడు నగదు లావాదేవీలకు దూరంగా ఉండాలని సంఘమిత్రలకు పీలేరు కెనరా బ్యాంకు మేనేజర్ సుబ్రహ్మణ్యం సూచించారు. 'ఆన్లైన్ మోసాలు-వాటి నివారణ' అనే అంశంపై పీలేరు మండలంలోని సంఘమిత్రలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందఠరేగా మేనేజరు మాట్లాడుతూ నగదు లావాదేవీలకు బదులుగా ఆన్లైన్ లావాదేవీలు నిర్వహించాలని, తద్వారా మోసాలను తగ్గించడంతో పాటు పూర్తి పారదర్శకత సాధించవచ్చున్నారు. ఇటీవల పెరిగిపోతున్న ఆన్లైన్ మోసాల పట్ల తాము అప్రమత్తంగా ఉండడమే కాకుండా సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండేలా చైతన్యపరిచాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నెంబరు అడిగే ఫోను కాల్స్ కు సమాధానం చెప్పవద్దని, అటువంటివి వచ్చినప్పుడు నేరుగా బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలని చెప్పారు. అదే విధంగా ఓటీపి, షాపింగ్, లోన్ యాప్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఏటీఎంల వద్ద నగదు విత్ డ్రా చేసేటప్పుడు కొత్త కార్డులు ఇవ్వడం, లేదా పిన్ నెంబర్ చెప్పడం చేయవద్దని పేర్కొన్నారు. బ్యాంకు సిబ్బంది తెలియజేసే ప్రాథమిక మాత్రాలు పాటిస్తే 90 శాతం మోసాలను అరికట్టువచ్చుని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేవై), ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎసీబీవై) పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన ఇటీవల ఆన్లైన్ కార్యకలాపాల ద్వారా జరిగిన మోసాలు, వాటిని అధిగమించగలిగిన తీరును సంఘమిత్రలకు వివరించారు. అం తకుమునుపు కేఎస్ రూరల్ మీడియాకు చెందిన కళాకారులు రవికుమార్, గిరి, మహేంద్రలు ఆన్లైన్ మోసాలపై కళాజాత నిర్వహించారు. స్త్రీ శక్తి భవన్ లో జరిగిన ఈ సదస్సులో ఏపీఎంలు లక్ష్మణ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సీసీలు రాఘవరెడ్డి, రామచంద్ర, బాబు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.


చింతకాయల పల్లెలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రం

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-నందలూరు

మదనమోహనపురం గ్రామ పంచాయతీ చింతకాయలపల్లిలో ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చుక్క నిర్మల అన్నారు. శుక్రవారం చింతకాయలపల్లెలో ఆమె ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల, టిడిపి యువ నాయకులు చుక్కా యానాది మాట్లాడుతూ కొమ్మురు, కోనాపురం, వెంకట రాజంపేట, మదనమోహనపురం, చింతకాయలపల్లె, కొత్త చాపలవారిపల్లె ప్రజలు ఈ ఆధార్ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలన్నా, ఫోన్ నెంబర్, పేర్లు తప్పు, చిరునామాల మార్పు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతిదానికి ప్రభుత్వ పథకాలు రావాలన్నా కూడా ఆధార్ కార్డు తప్పనిసరి చేయడం వల్ల ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా ఈ ఆధార్ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. శనివారం వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంచలయ్య, టిడిపి బిసి సెల్ మండల నాయకులు చుక్క కొండయ్య పాల్గొన్నారు.

చెత్త సంపదపై దృష్టి సారించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై దృష్టి సారించాలని ఎంపిడివో షబ్బీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, పన్నుల వసూళ్లు, గృహనిర్మాణ బిల్లుల చెల్లింపులు, ఆర్‌టిఎ చట్టం అమలు, గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంచాయతీ అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ప్రభుత్వం అమలు చేసే పథకాలు, సచివాలయల్లో లభించే సేవలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలేదని సచివాలయాలకు రాకూడదని, వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శకుంతల, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా రమేష్‌బాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - చిన్నమండెం

మండల ఎస్ఐగా రమేష్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పనిచేసిన ఎస్ఐ రామాంజనేయుల బదిలీపై మదనపల్లి వన్ టౌన్ పోలీస్‌కు బదిలీ అయ్యారు. ఆస్థానంలో రాయచోటిలో ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్ బాబు చిన్నమండెం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. మట్కా, జూదం, ఇసుక అక్రమరవాణా వంటి వాటిపై నిఘా పెంచుతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.


ఎస్ఐ రమేష్‌బాబు

ట్రాఫిక్ ఎస్‌ఐగా జయరాముడు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జిల్లాలో పలువురి ఎస్ఐల బదిలీకి పోలీసుల యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. ట్రాఫిక్ ఎస్ఐగా శుక్రవారం జయరాముడు బాధ్యతలు చేపట్టారు. గతంలో పిసిఆర్ ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్ బాబు చిన్నమండెం ఎస్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జయరాముడు మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి వాహనాదారుడూ సహకరించాలన్నారు. ఫుట్‌పాత్‌పై పాదాచారులు నడిచేందుకు వీలుగా ఇబ్బందులు కల్గించకుండా వ్యాపారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాదారుడు కచ్చితంగా 18 ఏళ్ల నిండి డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. ఆయనకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.


ట్రాఫిక్ ఎస్ఐ జయరాముడు

క్రైం కార్నర్

20 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి -కలకడ

నాటు సారా స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏనుగొండపాలెం పంచాయతీ దిగుతాండకు చెందిన నాగేశ్వర నాయక్ నాటు సారా తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులలో 20 లీటర్ల నాటు సారాతో పాటు నాగేశ్వర నాయక్‌ను అరెస్టు చేశామన్నారు. కేసు నమోదు చేసి వాల్మీకిపురం కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామసముద్రం

ఇన్నోవా వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయని ఎపై రవీంద్రబాబు తెలిపారు. మండలంలోని గుట్టపాళ్యం గ్రామానికి చెందిన నూతనపాటి కృష్ణప్ప చిల్లర అంగడి సరుకులు కోసం రామసముద్రం గ్రామానికి చెందిన శివారెడ్డి నడుపుతున్న ద్విచక్ర వాహనంలో వెళుతుండగా సీతారగానిపల్లి క్రాస్ వద్ద అతివేగంగా రామసముద్రం నుండి ముళబాగల్ వైపు అతివేగంగా వెళుతున్న ఇన్నోవా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణప్ప అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని వెంగళవారి కురవపల్లి, నాగులయ్యగారిపల్లి సమీపంలోని ప్రాంతంలో ఎస్ఐ ఫాతిమా, సెబ్ అధికారులు, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉన్న 400 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారా తయారీ ప్రాంతాల్లో పోలీసులు నిత్యం దాడులు నిర్వహిస్తున్నారన్నారు. అక్రమంగా నాటుసారా తయారీకి పాల్పడుతున్న వారిపై మరింతగా కఠిన చర్యలను తీసుకుంటామన్నారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కారు ఢీకొని ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని తూముకుంటకు చెందిన బి.కొండయ్య స్వగ్రామం నుంచి గాలివీడుకు శుక్రవారం ద్విచక్రవానంలో బయలు దేరాడు. కుషావతి నది మోవీ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో కొండయ్య తలకు, బలయమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతన్ని 108 వామనంలో రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.